


నాగర్‌కర్నూల్ ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, చిత్రంలో ఎమ్మెల్యే మర్రి, ఎంపీ రాములు, మాజీ మంత్రి నాగం, డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డి తదితరులు





నాగం జనార్దన్‌రెడ్డితో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్



కల్వకుర్తిలో డ్యాన్స్ చేస్తున్న నాయకులు



నాగర్‌కర్నూల్ సభలో పదేండ్ల తెలంగాణ ప్రగతిని వివరిస్తున్న బిత్తిరి సత్తి, సావిత్రి



కల్వకుర్తి సభకు బోనాలతో వస్తున్న మహిళలు



డ్యాన్స్ చేస్తున్న కళాకారిణి



అలంపూర్ : సభలో స్థలం లేక రాడ్లను పట్టుకొని సీఎం ప్రసంగాన్ని వింటున్న ప్రజలు



కల్వకుర్తిలో డప్పుల మోత.. డ్యాన్స్



కళాకారులతో కలిసి డ్యాన్స్ చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



అలంపూర్‌లో ఎమ్మెల్సీ చల్లా, అలంపూర్ అభ్యర్థి ఫొటో బెలూన్ ప్రదర్శన



కల్వకుర్తి సభకు హాజరైన జనం



కొల్లాపూర్ సభలో జై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తున్న మహిళలు



అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్




కొల్లాపూర్ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీరం, స్టేజీపై ముఖ్యమంత్రి కేసీఆర్, ఎంపీ రాములు, మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి

- నాలుగు చోట్ల ఆశీర్వాద'మస్తు'
- బీఆర్‌ఎస్ సభలు గ్రాండ్ సక్సెస్
- అలంపూర్ అదుర్స్, కొల్లాపూర్, కల్వకుర్తిలో కోలాహలం, నాగర్‌కర్నూల్‌లో నీరాజనం
- వేలాదిగా తరలొచ్చిన ప్రజలు, నేతలు
- బీఆర్‌ఎస్ అభ్యర్థులకు మద్దతు
- గులాబీమయంగా సభా ప్రాంగణాలు
- అధినేత కేసీఆర్ స్పీచ్‌తో గులాబీ జోష్
- రామక్క పాటతో మరింత ఉత్సాహం



జై తెలంగాణ నినాదాలు చేస్తున్న కళాకారిణి మధుప్రియ



అలంపూర్ సభకు హాజరైన జనం

# ఉప్పొంగిన ఉత్సాహం

బీఆర్‌ఎస్ ఆశీర్వాద సభలు విజయవంతమయ్యాయి. ఆదివారం అలంపూర్ నియోజకవర్గంలోని శాంతినగర్‌లో సభ అదుర్స్ అనగా.. కొల్లాపూర్, కల్వకుర్తిలో కోలాహలం నెలకొనగా.. నాగర్‌కర్నూల్‌లో నీరా'జనం' పలికారు. గులాబీ దళపతికి ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు కేరింతలు కొడుతూ స్వాగతం పలికారు. వేలాదిగా తరలొచ్చిన ప్రజలు, బీఆర్‌ఎస్ నేతలతో సభా ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. నాలుగు ప్రాంతాలు గులాబీమయంగా మారాయి. ఫ్లెక్సీలు, కటౌట్లు, జెండాలు రెపరెపలాడాయి. ఊరూ వాడా వాహనాల్లో భారీగా తరలిరావడంతో జన సునామీని తలపించాయి. మండుటెండను సైతం లెక్క చేయకుండా జనం ముఖ్యమంత్రి రాకకోసం ఎదురుచూసి తర్వాత ఆయన ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యేలు, బీఆర్‌ఎస్ అభ్యర్థులకు మద్దతు పలికారు. అధినేత ప్రసంగిస్తుండగా.. జై కేసీఆర్.. జై తెలంగాణ అంటూ నినదించారు. సీఎం తిరిగి వెళ్తుండగా.. ప్రజలు బారికేడ్లను దాటుకొని కాన్వాయ్ వెంట హెలిపాడ్ వద్దకు పరుగులు తీశారు. హెలికాప్టర్ గాల్లోకి లేవగానే జననేతకు చేతులు ఊపి జై కేసీఆర్ అంటూ టాటా చెప్పారు. సమావేశాలు విజయవంతం కావడంతో గులాబీ పార్టీశ్రేణుల్లో జోష్ నెలకొన్నది. అభ్యర్థులు మర్రి జనార్దన్‌రెడ్డి, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, జైపాల్ యాదవ్, విజయుడుకి మద్దతు వెల్లువెత్తింది. కళాకారులు మధుప్రియ, ఏపూరి సోమన్న, ప్రసాద్, మిట్టపల్లి సురేందర్, సంధ్య, లక్ష్మక్క ఆటాపాట ఆకట్టుకున్నాయి.

- నాగర్‌కర్నూల్ /కొల్లాపూర్/అలంపూర్/కల్వకుర్తి, నవంబర్ 19



కొల్లాపూర్ సభకు హాజరైన ప్రజలు




కల్వకుర్తి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, వేదికపై సీఎం కేసీఆర్, ఎంపీ రాములు నాయకులు



అలంపూర్ సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్, వేదికపై బీఆర్‌ఎస్ అభ్యర్థి విజయుడు, మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎంపీ రాములు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, కన్జ్యూమర్ ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప తదితరులు